# Strong Security for Lok Sabha Elections

- Officials ready to conduct elections smoothly": CP Tarun Joshi IPS*
- Commissioner held a review meeting with Rachakonda DCPs, Additional DCPs, ACPs and other officials regarding security arrangements for Lok Sabha elections*





**Uppal April 26 (Metro Udayam)** : Rachakonda Police Commissioner Tarun Joshi IPS Rachakonda DCPs, Additional DCPs, ACPs and other officers conducted a review at Nagol Shreya Engineer College regarding the precautions to be taken at the field level in view of the completion of the Lok Sabha election nominations processIn this meeting, the election security arrangements in the Lok Sabha constituencies under the jurisdiction of Rachakonda Commissionerate were reviewed. In this program, Commissioner Tarun Joshi IPS said that all levels of Rachakonda staff are ready to conduct the Lok Sabha elections in an armed mannerHe said that all security arrangements are being made for the smooth conduct of the mandal-wise election process in the assembly constituencies coming under Rachakonda Commissionerate from Malkajigiri, Hyderabad, Chevella, Bhuvanagiri and Nagar Kurnool Lok Sabha constituencies. It is stated that armed checks are already being conducted at the check posts set up on many district borders and other main highways within Rachakonda. He said that barricades, tents, chairs, lighting system, communication tools and CC cameras have been installed at all the check posts. Rachakonda police personnel as well as central armed security forces will also be on duty in adequate numbers at the check postsOn this occasion, the commissioner suggested that more check posts should be set up at necessary places to catch the money being smuggledIt was noticed that the officers are regularly inspecting the security arrangements at the check posts and the staff, zone wise and division wise superiors are also conducting surprise checks and making the staff aware of the procedures and legal regulations to be followed in the checks.DCP and additional DCP level officials are taking steps to ensure that the inspection staff of the check posts work in accordance with the Election Commission rules in order to seize cash and other items beyond the limit.

Officers and staff are advised to have thorough knowledge of every aspect related to election rules. They were directed to provide specific instructions related to election duties to their lower level staff and to take steps to provide knowledge and awareness about the election rules to the lower level staff performing duties at the field level. Visible policing should be given high priority. The officials advised that the personnel should keep abreast of the situation at the field level and keep vigilance on the people who act to obstruct the election duties. It has been mentioned that in the conduct of elections, there should be clarity regarding the identification of critical polling centers and vulnerable polling areas, and the route taken by the election management equipment should be checked. He said that those who created problems during the last elections should be kept under full vigilance, rowdy sheeters, those with suspect sheet and those with history sheet should be bound over. During the elections, law and order issues, social media messages and videos that are likely to create conflicts, things that go viral, small matters should be informed to the higher officials, the staff should be always alert, and the problematic villages should be visited and focused on those villagesIn this meeting Yadhadri DCP Rajesh Chandra IPS, Malkajigiri DCP Padmaja IPS, LB Nagar DCP Praveen Kumar IPS, Maheswaram DCP Sunitha Reddy, SB DCP Karunakar, DCP Cyber ??Crime Chandra Mohan, DCP Traffic Manohar, She Team DCP Usha Vishwanath, DCP SOT Muralidhar, Additional DCPsNarasimha Reddy, Srinivas and other officers participated.

# ఎన్నికలకు రాచకొండ పోలీసు యంత్రాంగం సన్నద్ధం



మాట్లాడుతున్న తరుణ్ జోషి, చిత్రంలో డీసీపీలు పద్మజా, సునీతారెడ్డి

**నాగోలు, న్యూస్‌టుడే:** ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగమంతా సన్నద్ధంగా ఉందని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల భద్రతా ఏర్పాట్లలో భాగంగా రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో నాగోలులోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సీపీ తరుణ్ జోషి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. కమిషనరేట్ పరిధిలోకి వచ్చే మల్కాజిగిరి, హైదరాబాద్, చేవెళ్ల, భువనగిరి, నాగర్‌కర్నూలు లోక్‌సభ నియోజక వర్గాల్లోని ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన రహదారుల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో పకడ్బందీగా తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. అన్ని చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. రాచకొండ పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు అవసరానికి అనుగుణంగా విధుల్లో ఉంటాయన్నారు. అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని కింది స్థాయి అధికారులకు సూచించారు. పరిమితికి మించిన నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసే క్రమంలో.. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా అధికారులంతా వ్యవహరించాలన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్నవారిని బైండోవర్ చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోల గురించిన సమాచారం ఉన్నతాధికారులకు వెంటవెంటనే తెలియజేయాలన్నారు. డీసీపీలు రాజేశ్‌చంద్ర (యాదాద్రి), పద్మజ (మల్కాజిగిరి), ప్రవీణ్‌కుమార్(ఎల్బీనగర్), సునీతారెడ్డి (మహేశ్వరం), కరుణాకర్ (ఎస్బీ), చంద్రమోహన్ (సైబర్‌క్రైమ్), మనోహర్ (ట్రాఫిక్), ఉషా విశ్వనాథ్ (షీటీమ్), మురళీధర్ (ఎస్‌వోటీ), అదనపు డీసీపీలు నరసింహారెడ్డి, శ్రీనివాస్, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి

- ఎన్నికల వేళ రౌడీ షీటర్లపై నిఘా
- రాచకొండ సీపీ తరుణ్ జోషి

**నవతెలంగాణ-హాయత్‌నగర్**

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపడుతున్న భద్రత ఏర్పాట్లను, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ డా... తరుణ్ జోషి రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసీపీ,ఇతర అధికారులతో నాగోల్ లోని ఓ కాలేజీలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే లోక్ సభ నియోజకవర్గాలలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని స్థాయిల రాచకొండ సిబ్బంది సమాయత్తమై ఉన్నారని చెప్పారు. మల్కాజిగిరి, హైదరాబాద్, చేవెళ్ల, భువనగిరి, నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గాల నుంచి రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాచకొండ పరిధిలో పలు జిల్లా సరిహద్దులు ఇతర ప్రధాన రహదారి మార్గాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద ఇప్పటికే పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని చెక్ పోస్టుల వద్ద బారికేడ్లు, టెంట్లు, కుర్చీలు, లైటింగ్ వ్యవస్థ, సమాచార సాధనాలు, సీసీ కెమెరాల వంటి వాటిని ఏర్పాటు చేశామని తెలిపారు. రాచకొండ పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ రక్షణ బృందాలు కూడా చెక్ పోస్టుల వద్ద తగిన సంఖ్యలో బందోబస్తు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. అధికారులు క్రమం తప్పకుండా చెక్ పోస్టుల వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లను, సిబ్బందిని తనిఖీ చేస్తున్నట్లు, ఆయా జోన్ల డివిజన్ల వారీగా ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్లు, తనిఖీల్లో పాటించ వలసిన విధానాలను, చట్టపరమైన నిబంధనలను సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



పరిమితికి మించిన నగదు ఇతర వస్తువుల వంటి వాటిని సీజ్ చేసే క్రమంలో డీసీపీ,అదనపు డీసీపీ స్థాయి అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా చెక్ పోస్టుల తనిఖీ సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతీ అంశంపై అధికారులు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. గత ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు.ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయమైనా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యట [illegible] గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేశ్ చంద్ర, మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ సైబర్ క్రైమ్ చంద్ర మోహన్, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, షీ టీం డీసీపీ ఉష విశ్వనాథ్, డిసిపి ఎస్ ఓ టీ మురళీధర్, అదనపు డీసీపీలు నరసింహారెడ్డి, శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

